తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త







నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి

బుధవారం 10 ఆగస్టు 2022 | 8 పేజీలు

**బండిసంజయ్‌ను కలిసిన రాజగోపాల్‌రెడ్డి**



ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా పాదయాత్ర అంకిరెడ్డిగూడెంకు చేరుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్రష అధ్యక్షులు బండి సంజయ్‌ని మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కలిశారు. ఈ నెల 21న బిజెపిలో చేరికలపై ఆయన బిజెపి సీనియర్ నాయకులు జితేందర్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఆయన బిజెపి రాష్ట్రష అధ్యక్షులు బండి సంజయ్‌తో ముచ్చటించారు.

## చౌటుప్పల్ మండలంలో ముగిసిన బండి సంజయ్ మహా సంగ్రామ పాదయాత్ర



జాతీయ జెండాను పట్టుకుని పాదయాత్ర చేస్తున్న దృశ్యం..

**చౌటుప్పల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్ నేతృత్వంలో చేపట్టిన మూడో విడత ప్రజా సగ్రామ యాత్ర మంగళవారం ఆరో రోజు పాదయాత్ర చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి ఉదయం ప్రారంభమైంది. అక్కడి నుంచి సాగిన పాదయాత్ర తాళ్లసింగారం, లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, సైదబాద, తుంబావి, గుండ్లబావి, రెడ్డిబావి గ్రామాల మీదుగా మంగళవారం రాత్రికి చిట్యాల మండలం గుండ్రాంపల్లికి చేరుకుంది. ఉదయం ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్‌లో నుంచి ప్రారంభమైన బండి సంజయ్ పాదయాత్ర జాతీయ జెండాలను చేతబట్టుకుని ప్రజా సమస్యలను తెలుసుకుంటూ మోడీ సంక్షేమ పథకాలకు విస్తృత ప్రకారం కల్పిస్తూ సాగింది. లింగోజిగూడెంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలు, యువత, విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అంకరెడ్డిగూడెంకు చేరుకుంది. అక్కడ భరత మాత, గాంధీజీల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. బిజెపిజాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణ పాల్గొని ప్రసంగించారు. అనంతరం భోజన విరామం చేశారు. సాయంత్రం తిరిగి ప్రారంభమైన పాదయాత్ర గ్రామంలో పర్యటిస్తూ పంతంగికి చేరుకుంది. అక్కడ బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లాడారు. అక్కడి నుంచి సైదాబద, గుండ్లబావి, రెడ్డిబావి గ్రామాల మీదుగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లికి చేరుకుంది. అక్కడ రాత్రి బస చేసి అక్కడి నుంచి బుధవారం ఉదయం తిరిగి పాదయత్ర కొనసాగనుంది. ఈ పాదయాత్రలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణరెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా జాతీయ నాయకులు కడగంచి రమేష్, దోనూరి వీరారెడ్డి, రామనగోని శంకర్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, బండమీది మల్లేశం, జిల్లా నాయకులు దూడల భిక్షం, గుజ్జుల సురేందర్‌రెడ్డి, బాతరాజు సత్యం, మునగాల తిరుపతిరెడ్డి, రిక్కల సుధార్‌రెడ్డి, యాదయ్య, కృష్ణ, శాగ చంద్రశేఖర్‌రెడ్డి, దిండు భాస్కర్, మర్రి మహేందర్‌రెడ్డి, వెంకటేశం, కాసుల వెంకటేశం, పోలోజు భస్కర్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ్య, భిక్షమాచారి తదితరులున్నారు.

## ప్రతి ఇంటికి జాతీయ జెండా అందేలా ప్రణాళిక సిద్ధం

**భువనగిరి, ఆగస్టు 09 ప్రభాతవార్త :**

ప్రతీ ఇంటింకి జాతీయ జెండా అందేలా ప్రణాళిక రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాలు ఇప్పటికీ లక్ష 60 వేలు జిల్లాకు వచ్చినట్లు, ఇంకా ఒక లక్ష జాతీయ పతాకాలు జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 6 మున్సిపాలిటిలకు 40 వేలు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు కలిపి లక్ష 20 వేలు పంపిణి చేయడానికి సంబందిత అధికారుల ద్వారా అందజేయడం జరిగిందని ఆమె అన్నారు. ప్రతీ చోట ఫ్లాగ్ కోడ్ పరిపూర్ణంగా అమలు అయ్యేలా చూడాలని, మువ్వన్నెల జెండా గౌరవానికి బంగం వాటిల్లకుండా ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులను ఆదేశించారు. ప్రజలందరూ తమ తమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని ఆమె అన్నారు. ప్రజలకు త్రివర్ణ పతాకం ఎగురవేసే విదానం గురించి తెలియజేయాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఫ్లాగ్ కోడ్ తప్పనిసరిగా అమలు చేసే విధంగా అధికారులు అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల్లో దేశ భక్తి గీతాలపై, పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## భారత స్వతంత్ర వజ్రోత్సవ ద్విసప్తహం వేడుకల ద్వారా దేశభక్తి, జాతీయ స్ఫూర్తిని పెంపొందించాలి

-రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



**నల్లగొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

దేశభక్తి, జాతీయ సమైక్యత, జాతీయ స్ఫూర్తిని, స్వాతంత్ర్య పోరాటంలో మహనీయుల త్యాగాలను మూడవతరంకు తెలపాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డి అన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో ప్రజాప్రతినిధులు, అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 8 నుండి 22 వరకు భారత స్వతంత్ర వజ్రోత్సవ ద్విసప్తహ వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ నాయకత్వంలో అహింసా పద్దతిలో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నట్లు ఆయన తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, దేశ స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తి, దేశభక్తిని చాటేలా వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని పట్టణాల్లో జాతీయ పతాకం ప్రతి ఇంటికి వార్డు సభ్యుల ద్వారా పంపిణీ చేస్తునట్లు తెలిపారు. ఆగస్టు 15న ఇంటింటా జాతీయ పతాకం ఎగురవేసి తమ దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. మునిస్పల్ కార్యాలయంలో కౌన్సిలర్‌లకు జాతీయ పతాకంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్,ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, ఎన్ భాస్కర్‌రావు, అబ్బగోని రమేష్, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్‌పి రెమా రాజేశ్వరీ, డిఆర్‌ఓ జగదీశ్వర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి, కౌన్సిలర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీ చేయను

-కుటుంబ పాలన గురించి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడటం హాస్యస్పదం

-శాసనమండలి చైర్మన్ గుత్తా

**నల్లగొండ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**



మునుగోడు ఉప ఎన్నికల్లో పోటీచేసే ఆసక్తి తనకు లేదని, ముఖ్యమంత్రి కెసి ఆర్ అన్ని ఆలోచించి అభ్యర్థిని ఎంపిక నిర్ణయిస్తారని, కుటుంబపాలన గురించి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడటం హాస్యస్పదంగా ఉందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మంగళవారం చిట్‌చాట్ చేశారు. కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి, ఆయన సోదరుడు, భార్య కనిపించలేదా అని ప్రశ్నించారు. స్వార్ధ ప్రయోజనాల కోసమే రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేశారని, రాజగోపాల్‌రెడ్డి రాజీ నామా బిజెపికి అవసరమన్నారు. రాజకీయ విస్తరణ కోసమే బిజెపి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో రాజీనామా చేయించిందన్నారు. మునుగోడు ఎన్నికల్లో రాజ గోపాల్‌రెడ్డి మునగడం ఖాయమని జోస్యం చెప్పారు. రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌ల చేతికి తెలంగాణ రాష్ట్రం వెళ్తే నష్టమేనన్నారు. సిఎం కెసిఆర్ ఉన్నని రోజులు రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రేవంత్‌రెడ్డిపై దాసోజు శ్రవణ్ చేసిన వ్యాఖ్యలు చేసినవి వాస్తవికమైనవి అని పేర్కొన్నారు. దేశంలో చాలా రాష్ట్రాలలో తినడానికి తిండి కరు వైందని అది వదిలి ఇతర రాష్ట్రాల మీద మోదీ దృష్టి పెడుతున్నారన్నారు. నిత్యావసర సరుకులు ధరలు, గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని వాటి నుండి దృష్టి మళ్లించేందుకే వివిధ రాష్ట్రాలలో రాజకీయ అనైతి క వాతావరణం సృష్టించేందుకే కేంద్రం ప్రయత్నిస్తుందన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార టిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుందన్నారు. ఉన్నదాని కంటే ఎక్కువగా ఊహించుకోవడం కోమటిరెడ్డి బ్రదర్స్ మొదటి నుండి అలవాటే అని పేరొ క్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలల్లో సీనియర్ నేతలు ఎవరు రాజగోపాల్‌రెడ్డికి మద్దతు ఇవ్వలేదని, నేను, జానారెడ్డి నిలబడి అందరి ని ఒప్పించి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించామన్నారు. బిజెపిలో కూడా రాజగోపాల్‌రెడ్డి ఇమడలేదని, మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డి గెలవలేడనే విషయం రాజగోపాల్‌రెడ్డికి తెలుసు అన్నారు. నియోజకవర్గంలో వామపక్షాలకు 15వేల ఓట్లు నికరంగా ఉంటాయన్నారు. కాంగ్రెస్ ఓట్లను 20నుంచి 30శాతం వరకే ప్రభావితం చేయగలరని తెలిపారు.

# సిపియం ఆద్వర్యంలో జరిగే పోరాటయాత్రను జయప్రదం చేయాలి

రామన్నపేట, ఆగస్టు9 ప్రభాతవార్త

మూసీ నీటికి ప్రత్యామ్నాయంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాలను అందించి ప్రజారోగ్యం కాపాడాలని సిపియం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అన్నారు.రామన్నపేట స్థానిక అతిది గృహంలో మంగళవారం జెల్లెల పెంటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ వేలాది పరిశ్రమలు, హైదరాబాద్ పట్టణం వదిలిన మూసీ విష జలాలతో జిల్లాలో ఆరోగ్యంపై, పంటలపై, భవిశ్యత్తు తరాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందన్నారు.మూసీ జలాలకు ప్రత్యమ్నాయంగా బస్వాపురం ద్వారా గోకారం చెరువును మినీ రిజర్వాయర్ చేసి ఆసిఫ్ నహర్,పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువల ద్వారా నీటిని అందించవచ్చన్నారు.వేరే ప్రత్యామ్నాయం లేక విషజలాలనే ప్రజలు వాడుతుండడంతో అత్యంత ప్రమాదకరమైన వ్యాదులు సంభవిస్తున్నాయన్నారు.మూసీ జలాలకు ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను అందివ్వాలని సిపియం ఆద్వర్యంలో ఆగస్టు 21 నుండి 28 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే పోరాట యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపియ ం జిల్లా కార్యవర్గ సభ్యులు మేక అశోక్రెడ్డి,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వెంకటేశం, వనం ఉపేందర్ నాయకులు యాదాసు యాదయ్య, బోయిని ఆనంద్, గాదె నరేందర్, కందుల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో పోరాటం



ఊరేగింపులో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

నార్కట్పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

అమ్మనబోలు గ్రామాన్ని పరిసర గ్రామాలతో కలిపి నూతనంగా మండ కేంద్రంగా ప్రకటించాలని గత కొద్ది రోజులుగా చేస్తున్న పోరాటంలో భాగంగా మంగళవారం మొహర్రం సందర్భంగా జరుగుతున్న సవ్వార్లతో ఊరేగింపులో ప్రత్యేక మండల ఆకాంక్ష ఫ్లెక్సీలను ప్రదర్శిస్తూ వినూత్న రీతిలో నిరసనలు తెలిపారు అమ్మనబోలు మండలసాధన సమితి సభ్యులు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు తమ న్యాపరమైన విన్నపాన్ని మన్నించి అమ్మనబోలును నూతన మండలంగా ప్రకటించాలని సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు.

# ప్రతి ఇంటిపై జెండా ఎగిరేలా చూడాలి -ఎంపిపి



జెండా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి, నాయకులు

నార్కట్పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను 15 రోజులు ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించి అమలు చేస్తున్న కార్యక్రమాలలో భా గంగా ఇంట ింటా జాతీయ జెండాను ఎగురవేసి స్వతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ ప్రగతి పయనం కొనసాగించాలని సీఎం కేసీఆర్ గారు పిలుపునిచ్చారని,మండలంలోని ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎకగురవేయడానికి ఇంటింటికి జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ప్రతి ఇంటిపై జెండా ఎగిరేలా చేడాలని అదే విధంగా జాతీయ జెండా ఎగురవేసే నియమాలను అందరికీ అవగాహన కల్పించాలని వాటిని తప్పక పాటించేలా చూడాలని ఆయన అధికారులకు ప్రజా ప్రతినిధులకు సూచించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, సిఐ శివరాంరెడ్డి, ఎస్ఐ రామకృష్ణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు యానాల అశెక్ రెడ్డి, ఎంపిటిసిలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, వివిధ గ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి జెండా పంపిణీ

నార్కట్పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఇంటింటికీ జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ఉదయం 10 గంటలకు గ్రామపంచాయితీ ఆవరణలో గ్రామసభ నిర్వహించి జాతీయ జెండాల పవపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు గ్రామపంచాయితీ కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# పాస్ల పరిధిని కుదించొద్దు

నార్కట్పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

తాజాగా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేస్తున్న బస్పాస్ల పరిధిని కుదించడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ టిడబ్ల్యుజేఎఫ్ జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ సాదత్ అలీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసలే చాలా ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను సర్కారు బస్సు పాసుల పరిధి కుదింపు సరైన చర్య కాదని అది వారిని కష్టపెట్టేదిగా ఉందని అన్నారు.గతంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు రాష్ట్ర స్థాయిలో పాస్ సౌకర్యం ఉండేది కానీ నేడు నియెజకవర్గ స్థాయి విలేఖరులకు పాస్ సౌకర్యం ఉమ్మడిజిల్లాకే పరిమితం చేస్తూ రాష్ట్ర సమాచార శాఖ ఉత్తర్వులు జారీ చచేయడాన్ని తప్పుబట్టారు.కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల విధానాల మూలంగా మార్కెట్లో ధరలు పెరిగి తవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన జర్నలిస్టులకు ఈ చర్య మరింత నష్టం చేస్తుందని వ్యాఖ్యానించారు.పాస్ల విషయంలో పాత పద్దతినే కొనసాగించాలని, కరోనా సమయంలో తొలగించిన రైల్వే పాస్లను కూడా తిరిగి పునరుద్దరించాలని రాయితీ శాతాన్ని 50 నుండి వందకు పెంచాలని డిమాండ్ చేశారు.

# రేగట్టెను పరామర్శించిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి



రేగట్టెను పరామర్శిస్తున్న మంత్రి,ఎంపి, ఎమ్మెల్యేలు

నార్కట్పల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఇటీవలి రోడ్డు ప్రమాదంలో కుమారుడిని కోల్పోయిన టీఆర్ఎస్ జిల్లా నాయకులు మాజి ఎంపిపి రేగట్టె మల్లికార్జున్ రెడ్డిని రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డిలు పరామర్శించారు.వారి వెంట కట్టంగూరు జడ్పిటిసి తరాల బలరాం, సర్పంచ్లు తదితరులు ఉన్నారు.

# గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9ః

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్నాయక్ అన్నారు. మంగళవారం హాలియాలో జతీయ జెండాను ఎగురవేసి జాతీయ జెండాను ఎగురవేద్దాంఉ గిరిజన హక్కులను కాపాడుకంఉదాం అని నినాదాలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న ఇప్పటి గిరిజనులకు పూర్తి స్థధయిలో విద్యా, వైద్యం అందక వెనుకబడి పోతున్నారని అరోపించారు. దేశంలో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వల్ల గిరిజన నిరుద్యోగులు పెద్ద ఎత్తున రిజర్వేషన్ కోల్పోయి ఉపాధి కోల్పోతున్నారను. గిరిజనుల హక్కుల కోసం ప్రతి గిరిజనుడు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అకారపు నరేష్, కోరే రమేష్, రమావత్ నరేష్, జటావత్ రవి, అశోక్కుమార్, జటావత్ రవీందర్, సపావత్ శివనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేయాలిః ఎమ్మెల్యే

హాలియా, ప్రభాతవార్త. ఆగస్టు 9ః

ప్రతి ఇంటింటా జాతీయ జెండాను బాధ్యతగా ఎగురవేయాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీలో 75వ స్వాతంత్ర్య వజ్రోత్తవాల్లో భాగంగా ఇంటింటికి జాతీయ పథకాలను పంపిణీ చేసి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్వాతంత్ర్యం పోరాట యోధులను స్మరిస్తూ 15 రోజుల పాటు వజ్రోత్సవాలను ఘణంగ నిర్వహించాలని సీఏం కేసీగర్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేయాలని నిబంధనలను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, నల్లగొండ సుధాకర్, సీఐ సురేష్కుమార్, వర్రా వెంకటరెడ్డి, ప్రసాద్నాయక్, నల్లబోతు వెంకటయ్య,అన్నెపాక శ్రీను, చెరుపల్లి ముత్యాలు, దొరేపల్లి వెంకన్న, బందిలి పెదసైదులు, చాపల సైదులు, రావుల లింగయయన, అన్వరుద్దీన్, చెన్నయ్య, జానకిరాములు, జానయ్య, రమణ గంగాభవాని, నాగంరాజు, మున్సిపాల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు , వివిధ సంఘాల నాయకలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్కు అంతరాయం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9ః

రోడ్డు విస్తరణలో భాగంగా 11 కేవీ ఎల్టీ లైన్ మార్పిడి కారణంగా హాలియా సబ్స్టేషన్ పరిధిలోని హాలియా టౌన్-1 ఫీడర్లో నేడు బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుందని హాలియా ఏఈ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియాలోని అంగడబాజర్, సాయిప్రతాన్నగర్, రెడ్డి కాలనీ, వీరయ్యనగర్, దేవరకొండ, మిర్యాలగూడ రోడ్డు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వాణిజ్య, గృహ, వ్యవసాయ పరిశ్రమల వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఘనంగా మొహార్రం వేడుకలు



ఇబ్రహీంపేట గ్రామంలో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9ః

మొహారం వేడుకలను హాలియా మున్సిపాలిటీ, అనుముల మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పీర్లకు దట్టీలు ఏర్పాటు చేసి అలాయిబలాయి అటలతో హిందూ ముస్లీం సోదరులు ఉత్సాహంగా పీర్లను ఊరేగించారు. హాలియా మున్సిపాలిటీలోని ఇబ్రహీంపేట మొదటి వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ముజాహార్ అబ్దుల్హలీం, అంజాద్ఖాన్, అన్వర్ఖాన్, ఫెరోస్, అయూబ్, లతీఫ్, అఫ్రోజ్, రియాజ్ఖాన్, అఫ్రోచ్, పేరూరు గోవిందు పాల్గొన్నారు.

# ఘనంగా మన్నెం రంజిత్యాదవ్ జన్మదిన వేడుకలు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 9ః

టీఅర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్యాదవ్ జన్మదిన వేడుకలను హాలియా మున్సిపాలిటీలోని అక్షర కిరణం మానసిక విలకాంగుల పునరావాస కేంద్రం అనాధ ఆశ్రమంలో మంగళవారం అనుముల మండల ఎంపీపీ గౌరవ సలహాదారుడు అవుల పురుషోత్తం యాదవ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆశ్రమంలో పురుషోత్తం యాదవ్ కేక్ను కట్ చేసి ఆశ్రమ నిర్వహాణకు 10వేల రూపాయల అర్థిక సహాయం అందజేసి పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఅర్ఎస్ పార్టీ సీనియర్ మహిళా కంపసాటి గంగాభవాని, గడ్డం రమణమ్మ, అబ్దుల్ హలీం, గడ్డం సోము, మక్బూల్, మధుసూదన్రెడ్డి, అంజాద్ఖాన్, జలీల్, కరీం, అవుల సైదులు, అవుల శ్రీను, కోటేష్యాదవ్, కొట్టాల శ్రీను, కాట్నం సతీష్గౌడ్, గురజాల సైదులు, మరి శివయ్య పాల్గొన్నారు.

# కులమతాలకతీతం పీర్ల పండుగ : ఎంపిపి

కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మత సామరస్యానికి ప్రతీకగా హిందూ, ముస్లింలు కలిసి జరుపుకునే పండుగ మొహరం అని ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలపరిధిలోని గుమ్మడపల్లి గ్రామపంచాయతీలో మొహరం పండగా వేడుల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముజావర్లు పీర్ల దావిడి వద్ద పీర్లను ఆడి అడిగా మొహర్రం వేడుకలను నిర్వహించారు. గుమ్మడపల్లి గ్రామంలో ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ గండబోయి లింగంయాదవ్, ఉపసర్పంచి ముక్కామళ్ల రాజలింగం, మాజీ సర్పంచులు బోడ యాదయ్య, అదిలాల రాము, బొడ్డుపల్లి సైదులు, బెంగ మల్లయ్య, బోడ సత్తమ్మ, ముజావర్లు ఎస్.నర్లాల్, ఎస్కే లాల్ మహ్మద్ బండిమైలు పోస్టు జసోబోట్ రాములమ్మ, వంగ లాలయ్య, మైబు సైడిమియా, మైలు జహాంగీర్, బచ్చనబోయిన యాదయ్య, లాలయ్య, శ్రీనివాసులు, అశోక్ పాల్గొన్నారు.

# దేవాలయాన్ని ఎండోమెంట్లో కలపాలి

కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చౌరస్తాలోగల శ్రీసీతారామచంద్రమౌళీశ్వర దేవాలయాన్ని ఎండో మెంటోలో కలపాలని టీఆర్ఎస్ పార్టీ నాయకుడు చెన్నూరి యుగేందర్రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయ గృహంలో విలేకరులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఆదాయ వనరులున్న గుడి ఆదాయం గోల్ మాల్ అవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక సంవత్సరానికి దాదాపుగా రూ.10 లక్షలకు పైగానే గుడికి అదాయం వస్తుందన్నారు. ఒక్క శ్రీరామనవమికి రూ.15 లక్షల ఖర్చు అయ్యిందని గుడి కమిటీ సబ్యులు చూపించడం ఎంతవరకు నబాబు అని ప్రశ్నించారు. .గుడికి సంబంధించిన ఆదాయం నిల్వ రూ.40 లక్షల నుండి 45 లక్షలు వరకు ఉనాన్నయని గుడి మీద దాత ఒక ఎకరాల 30 గుంటల భూమి నిరంగా ఇస్తే అట్టి భూమి ఎవ్వరికి తెలియకుండా పోయిందని వా పోయారు.

# జిల్లా వైస్ ప్రెసిడెంట్గా రామ్మూర్తి

కొండమల్లేపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన జన్నం రామ్మూర్తి, కార్యదర్శిగా మారం వెంకటేశ్వర్లు,ముచ్చర్ల కరుణాకర్ నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు ఆయన చేతులమీదుగా నియామకపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాటాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, కార్యదర్శి యామ దయాకర్లకు కృతాజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం: అజారుద్దీన్

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 9 ప్రభాతవార్త**

మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మిర్యాలగూడ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్ అన్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజారుద్దీన్ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ చౌక్‌వద్ద యువజన కాంగ్రెస్ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక రాజీవ్‌చౌక్ వద్ద జెండా అవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశంలో 70శాతానికి పైగా యువత ఉండగా వారికి ఉపాధి కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజల పక్షాన పోరాడి పార్టీకి యువ కార్యకర్తలే ప్రధాన బలమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అనైతిక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి శంకర్‌నాయక్, మునిసిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, మాతంగి సంజీవ, మున్నా, చిలాక విజయ్, చంటి తదిరతులు పాల్గొన్నారు.

### స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

**-మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 9 ప్రభాతవార్త**



స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమృత్ మహోత్సవం పేరుతో ఈనెల 8 నుండి 22 వరకు రోజువారి కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టిందని మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 10న ఫ్రీడమ్ పార్కును ఇందిరమ్మకాలనీలో ఏర్పాటు, జాతీయ పతాకాల పంపిణీ కార్యక్రమం 27వ వార్డులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



**జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేస్తున్న దృశ్యం**

**మిర్యాలగూడ రూరల్, అగస్టు 9 ప్రభాతవార్త**

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘం అధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అయూబ్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఖాజాహమీదొద్దీన్, అధ్యక్ష, కార్యదర్శులు మంద సైదులు, జయరాజ్‌లు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపి డిఓ కార్యాలయంలో టిడబ్ల్యూజెఎఫ్ సభ్యత్వాలు జర్నలిస్టులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారదిగా ఉండి సంక్షేమ పథకాలు సమాచారాన్ని ఎప్పటికపుడు ప్రజలకు చేరవేసే జర్నలిస్టుల పట్ల పాలకులు వివక్ష చూపుతున్నారని అరోపించారు. జర్నలిస్టులు అధిక సంఖ్యలో సభ్యత్వాలు తీసుకొని సంఘం బలోపేతానికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గుండా మహేష్ ప్రభ వెంకన్న, యాదగిరి, కాతోజు నాగాచారి, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి నాగరాజు, నాగేందర్, శ్రీను, ప్రసాద్, నరిసింహ, రాజ్‌కుమార్, నాగభూషణం, హరీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### బిసిల కులగణన చేయాలని జంతర్ మంతర్ ఎదుట ప్రదర్శన



**ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం**

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 9 ప్రభాతవార్త**

త్వరలో చేపట్టనున్న కులగణనలో బిసిలను లెక్కించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించినట్లు బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జరిగే జనగణలో బిసి గణన కూడా చేపట్టాలని, తాము దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తున్నామని, బిసిల ఉద్యమానికి మద్దతుగా దేశంలోని 22 రాజకీయ పార్టీలు ప్రధాని నరేంద్రమోదికి లేఖ రాశాయని, ఏడు రాష్ట్రాల అసెంబీల్లో ఏకగ్రీవ తీర్మానం చేశారన్నారు. అయన వెంట ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు వెంకటేశ్వర్లు, వెంకన్న, ఎర్రయ్యయాదవ్, నాగేశ్వర్‌రావు, సుధాకర్, జానపాటి రవి, నకాక సుధాకర్, సంపత్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాత బిల్లింగ్స్.. గోడలు కూల్చివేత

**-టౌన్‌ప్లానింగ్ అధికారి అక్బర్‌అహ్మద్**

**మిర్యాలగూడ క్రైం, అగస్టు 9 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని పాత బిల్డింగ్స్, గోడలను కూల్చివేసినట్లు టౌన్ ప్లానింగ్ అధికారి అక్బర్ అహ్మద్ అన్నారు. మంగళవారం స్థానిక పోస్టాఫీస్ ఏరియాలో శిథిలావస్థకు చేరిన ఓ పాత భవనంతో పాటు అదే ప్రాంతంలో మరో రెండు ఇళ్లు కూల్చివేత ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాల కాలం నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు పాత నిర్మాణాల కూల్చివేతకు మున్సిపల్ యంత్రాంగంతో కలిసి రంగంలోకి దిగినట్లు చెప్పారు. టౌన్ మొత్తంలో 24 పాత ఇళ్లు, గోడలు ఉన్నట్లు గుర్తించి ఇప్పటికే 15 నిర్మాణాలను దశల వారీగా కూల్చివేసినట్లు తెలిపారు. మరో 9 ఉండగా వాటిని కూలుస్తామన్నారు.

## ప్రైవేటీకరణ చేసేందుకే..విద్యుత్ సవరణ బిల్లు: బంటు



**కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం**

**మిర్యాలగూడ రూరల్, అగస్టు 9 ప్రభాతవార్త**

విద్యుత్ ప్రైవేటీకరణ చేసే కుట్రలో భాగంగానే కేంద్ర సర్కార్ పార్లమెంట్‌లో విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశపెట్టిందని, ఈ బిల్లును సకల జనులు ముక్తకంఠంతో ఖండించాలని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ మంగళవారం మిర్యాలగూడ మండలం యాదాగ్రపల్లిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలను ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గోగుల యాదగిరి, సైదమ్మ, చింతమల రాములు, నగేష్, దయాకర్, సతీష్, ప్రమీల, భారతమ్మ, కాసీం, వినయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరిన విఆర్ఎల దీక్షలు



**కట్టంగూర్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

తెలంగాణ సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్ఎలు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 16వ రోజుకు చేరుకున్నాయి. ఈదీక్షలలో సంఘం మండల అధ్యక్షలు గాదరి జానయ్య,ఉపాధ్యక్షులు గోలి అంతయ్య,కార్యదర్శి గద్దపాటి సైదులు ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు.మల్లికార్జున్,షేక్ బాబా,రాజు,నాగరాజు,అశోక్,శివకుమార్,కొండ్ర యాదయ్య, ఏశమల్ల కృష్ణ,అన్ని గ్రామాల వీఆర్ఎలు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహరం

**త్రిపురారం, అగస్టు 9 ప్రభాతవార్త**

మత సామర్యానికి, త్యాగానికి ప్రతీక అయిన మొహరం పర్వదినాన్ని మంగళవారం కులమతాలకతీతంగా అత్యుత్త భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పీర్ల పండుగగా చేసే మొహరం పండగను యువకులు అనందోత్సవాల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

**డిండిలో:** మండలవ్యాప్తంగా ముస్లిం సోదరులు మంగళవారం మొహరం పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లిం మైనార్టీ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఈ మొహరం పర్వదినాన్ని మనదేశంలో కులాలకు,మతాలకతీతంగా అంతా కలిసికట్టుగా చేసుకునే పండుగ అన్నారు. ఈసందర్భంగా డిండి పట్టణంలో ముస్లిం సోదరులు మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని షర్బత్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోమైనార్టీ కమిటీ ఉపాధ్యక్షులు ఉమర్, ఖయ్యూం, నసీర్, మేరాజ్, సిరాజ్, సోహెల్,హలీం,అవెస్ పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వేళ విద్యార్థులకు సినిమా

**డిండి, ఆగస్టు 9 ప్రభాతవార్త**

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం టిఎస్ఎంఎస్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల విద్యార్థులకు ఆనంద్ రాయల్ థియేటర్‌లో గాంధీ సినిమాను ప్రత్యేక చిత్రంగా చూపించారు.

## నేడు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 2కె రన్

**కట్టంగూర్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరములు అయిన సందర్బంగా వజ్రోత్సవాలను జరుపుకుంటున్న వేళను పురస్కరించుకొని బుధవారం ఉదయం 6గంటలకు కట్టంగూర్ పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కట్టంగూర్ ఎస్ఐ డి.విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, యువతీ,యువకులు, అన్నిరాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగ,వ్యాపారులంతా 2 కె రన్‌లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ 2 కెరన్ కార్యక్రమం కట్టంగూర్‌లోని నల్లగొండ ఎక్స్‌రోడ్డు వద్ద ఉదయం 6గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

## 13వ వరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**కట్టంగూర్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

రైతు బీమా పథకం కొరకు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని రైతులకు చివరి అవకాశంగా తెలంగాణ ప్రభుత్వం ఈనెల 13వ తేదీ వరకు ఇచ్చిందని మండల వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన వివరాలను వెల్లడిస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఈ చివరి అవకాశాన్ని అర్హత ఉన్న ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. రైతులు తమ దరఖాస్తులను సంబంధిత వ్యవసాయశాఖ అధికారి కార్యాలయంలోని ఎఇఒ వద్ద దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



**జెండావిష్కరణ చేస్తున్న దైద రవీందర్**

**నకిరేకల్, ఆగస్టు 10 ప్రభాతవార్త**

పార్టీకి యువతనే పట్టుకొమ్మలని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నకిరేకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం విజయ్, పట్టణశాఖ అధ్యక్షులు దైద అఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను రవీందర్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీని తెలంగాణలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు యువత ఉద్యమించాలన్నారు. ఈకార్యక్రమంలో కేతేపల్లి పిఎసిఎస్ చైర్మెన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి,గార్లపాటి రవీందర్‌రెడ్డి,కేతపల్లి మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్,భూతుకూరి వెంకట్‌రెడ్డి,బొడ్డుపల్లి ఉపేందర్, కట్టంగూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బండారు ఆనంద్, నకిరేకల్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు జ్యోతి బసు,చెనగోని రాజశేఖర్,వంటెపాక నక్షత్,అనిల్,నాగరాజు,శివ సైదులు,ఫణి,పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి చేతులమీదుగా జాతీయ పతకాల పంపిణీ



**జాతీయ పతకాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

**నకిరేకల్,ఆగస్టు 9 ప్రభాతవార్త**

75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఇంటింటికి జాతీయ పతకాల పంపిణీని మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలను 15రోజులు ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని, స్వతంత్ర పోరాట యోధులను స్మరిస్తూ ప్రగతి పయనం కొనసాగించాలని సీఎం కెసిఆర్ గారు యావత్ ప్రజలకు పిలుపునిచ్చారని ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరవేయాలని 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా నేడు జాతీయ పతకాల పంపిణి ఇంటింటికి అందజేశామని ప్రతి ఇంటిపై జెండా ఎగరేలా చూడాలని జెండా ఎగరవేసే నియమాలను తప్పక పాటించాలని అనాన్నరు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, పట్టణ అధ్యక్షుడు సైదిరెడ్డి,,నడికుడి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, ఘర్షకోటి సైదులు, రాచకొండ వెంకన్న, సదానందం, స్వామి పాల్గొన్నారు.

# ఆపద సమయంలో అపన్నాహస్తం అందిస్తున్న సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి

వేములపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

ఆపద సమయంలో అన్ని రకాలుగా ఆదుకుంటూ ఆపన్నాహస్తం అందిస్తూ గ్రామ ప్రజలపై కరుణ చూపుతున్న కారుణ్యమైయుడు మా సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి అని ముక్తకంఠంతో నినదిస్తున్నారు. ఆ గ్రామ ప్రజలు వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామపంచాయితీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చెందిన పాలకూరి శ్రీరాములు అనారోగ్యంతో మిర్యాలగూడ బాలాజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఈట సైదులు ఎనిఆవస్ ఆర్థోపెడికి హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా అతన్ని పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయం అందించారు. అంతే కాకుండా మొల్కపట్నం గ్రామానికి చెందిన మాలి శ్రీనివాస్‌రెడ్డి కరుణల కుమార్తె మాలి గౌతమికి వివాహ వేడుకల్లో పాల్గొన్న నామిరెడ్డి రవీణకరుణాకర్‌రెడ్డి గ్రామ కళ్యాణలక్ష్మి కానుకగా రూ.6616 ఆర్థిక సహాయం అందజేసి నవ వధువును ఆశీర్వదించారు. మాజీ ఎంపిపి, నామిరెడ్డి రవీనా మండల టిఆర్‌ఎస్ అధ్యక్షుడు సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి దంపతుల సేవానిరతికి గ్రామప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి శ్రీను, కానుగు రాములు, జెరిపోతుల హరీష్, జరిపోతుల నాగేందర్, వల్లమల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

వేములపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన ఉగ్గడండి వనజాత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. మృతిరాలి అంతిమ దాహన సంస్కారాలు మంగళవారం నిర్వహించారు.దహన సంస్కారాలకు హాజరైన బంధువులకు మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తనయుడు యువ నాయకుడు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ సహకారంతో భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, ఉపసర్పంచ్ అమిరెడ్డి పద్మశేఖర్‌రెడ్డి, టిఆర్‌ఎస్ నాయకులు మాలి శంకర్‌రెడ్డి, ఉగ్గే మునీశ్వర్, షేక్ యాసిన్, షరీఫ్, పుట్టల భాస్కర్, సైదులు, శంకర్, వీరచారి, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడం రన్

చందంపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:

స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా 11వ తేదీన ఉదయం 6గంటలకు పోలేపల్లి ఎక్స్ రోడ్డు నుండి గాగిల్లపురం వరకు చందంపేట పోలీస్ వారు నిర్వహించే ఫ్రీడం రన్‌లో పట్టణ, గ్రామీణ యువతీ, యువకులు, విద్యార్థులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వతంత్ర భారత వజ్రోత్సవాలను విజయవంతం చేయగలరని చందంపేట ఎస్‌ఐ యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## 16వ రోజు చేరుకున్న వీఆర్‌ఏల ధర్నా

చందంపేట, ఆగస్టు 9 ప్రభాతవార్త:

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చందంపేట తహశీల్దార్ కార్యాలయం ఎదుట 16వ రోజు వీఆర్ఏల నిరసన కొనసాగుతూనే ఉంది. ఈ ధర్నాలో జిల్లా వీఆర్ఏ జేఏసి నాయకులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తమకు ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, పేస్కేలు వర్తింపు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో 22వేల మంది గ్రామ రెవిన్యూ సహాయకులు ఉన్నారని వారు చెప్పారు. కొత్త రెవిన్యూ చట్ట ఆమోదం సందర్భంగా వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తామని, పేస్కేలు వర్తింపజేస్తామని అసెంబ్లీలో సిఎం కెసిఆర్ భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. వీఆర్ఏ కుటుంబ సభ్యుల్లో అర్హులుంటే ఉద్యోగాల్లోకి తీసుకుంటామని ప్రకటించారన్నారు. ఈ హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలు కోసం గత 20నెలలుగా ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. మా సమస్యలను పరిష్కరించే వరకు ధర్నా కార్యక్రమం చేపడుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల నాయకులు పర్వతాలు, ఎస్‌కె హిమామ్, సింగం ఏదుకొండల్, పూర్ణయ్య, భిక్షమయ్య, అంజయ్య, సాయిలు, కొట్టియా నాయక్, అంజమ్మ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో 37వ ర్యాంక్ సాధించిన సాగర్ బీసి గురుకుల విద్యార్థి

నాగార్జునసాగర్, ఆగస్టు 9 ప్రభాతవార్త:

జాతీయస్థాయిలో నిర్వహించే జెఈఈ మెయిన్స్‌లో ఎస్టీ విభాగంలో కెతావత్ ముని నాయక్ 37వ ర్యాంకు సాధించాడు. ర్యాంకు సాధించినందుకు నాగార్జునసాగర్ మహాత్మ జ్యోతిరావుపూలే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రజనీకాంత్ అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు. మహాత్మ జ్యోతిరావుపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల విద్యార్థులకు వెన్నంటే ఉండి చేయూత అందిస్తూ ప్రోత్సహిస్తున్న సెక్రటరీ మల్లయ్యబట్టుకి కళాశాల ప్రిన్సిపాల్ తరపున అధ్యాపకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా పందిరి శ్రీనివాస్

వేములపల్లి, ఆగస్టు 9 ప్రభాతవార్త:

వేములపల్లి మండల కేంద్రంలోని నియామత్‌ఖాన్ చిన్న చెరువు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పాలకవర్గం ఎన్నికలను మంగళవారం స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మాజీ జడ్పిటిసి ప్రస్తుత మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్ తిరిగి అధ్యక్షుడిగా, దైద సాలయ్య సెల్ ఉపాధ్యక్షుడిగా, షేక్ అసిఫ్ కార్యదర్శిగా, కార్యవర్గ సభ్యులుగా కందుల రమణ, పుట్టల సుజాత, పుట్టల వెంకటయ్య, బోస్క బాలకృష్ణ, తోట కాంతయ్య, రామారి వాసులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శులు మాట్లాడుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి సభ్యుల ప్రయోజనాల కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శివకుమార్, ఏపిఓ శ్యామ్‌కుమార్, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ సంబరాలలో భాగస్వాములు కావాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్టు 09 ప్రభాతవార్త



75 సంవత్సరాల భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ సంబరాలలో ప్రతిఒక్కరుభాగస్వాములు అయి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరాసెంటర్‌లో మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయజెండాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనిజాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, నేటి యువతలో నాటి స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తిని పెంపొందించడం ద్వారా దేశ పురోగతిలో వారి భాగస్వామ్యం చేయాలని అన్నారు. కొన్ని పార్టీలు ప్రజా సమస్యలను పక్కనబెట్టి మతాన్నిఎజెండాగా పెట్టుకోవడం బాధాకరమన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్తయినప్పటికీ దేశంలో పేదరికంలో అర్థాకలితో ప్రజలు ఉండటం కేంద్ర ప్రభుత్వ పాలనకు నిదర్శనమన్నారు. అదేవిధంగా మున్సిపాల్టీ పరిధిలోని అన్నివార్డులలోని సమస్యలను పరిష్కరించేందుకు వార్డు కౌన్సిలర్లు కృషి చేయాలన్నారు. అనునిత్యం వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కమీషనర్ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు యరగాని గురవయ్యగౌడ్, అట్లూరి మంజుల హరిబాబు, గంగరాజు, ఫణికుమారి, పట్టణపార్టీ అధ్యక్షుడు అమర్‌నాథరెడ్డి, బెల్లంకొండ అమర్, గెల్లి రవి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

హుజూర్‌నగర్ ఆగస్టు 09 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని మిర్యాలగూడరోడ్డులో పట్టణ రైతుసమితి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లు వలన రైతులపై లక్షల కోట్ల భారం పడుతుందని, విద్యుత్ వాడకంతో రైతులు పండించే పంటలు పండించలేక ఆత్మహత్యలు చేసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, మామిడి నర్సయ్య, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, జడ వెంకన్న, నలమాద వెంకటేశ్వర్లు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్‌కు దరఖాస్తులు

మేళ్ళచెరువు ఆగస్టు 09 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం జరిగిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు, స్టడీసెంటర్‌కో ఆర్డినేటర్ నారపురెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్‌గా చదివే వీలులేని వారు ఓపెన్ స్కూల్ విద్యా విధానంలో ఓపెన్ టెన్త్‌కు, ఓపెన్ ఇంటర్‌కు ఈనెల 14వ తేదిలోపులో దరఖాస్తు చేసి ఫీజు చెల్లించాలని కోరారు. ఆగస్ట్ 15 నుండి అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందన్నారు. ఇంకా సమగ్ర వివరాలు తెలుసుకొనుటకు సెల్:9885756238ను సంప్రదించాలని అన్నారు. తదుపరి ఓపెన్ టెన్త్, ఇంటర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ గురుస్వామితోపాటు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరు

మేళ్ళచెరువు ఆగస్టు 09 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గిరిజన సేవాలాల్ సేన నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దారవత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ పోడు భూముల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఛలో ప్రగతిభవన్‌గిరిజన సేవాలాల్ కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌లు చేయడం అన్యాయమని ఆందోళన వ్యక్తం చేశారు. ముందస్తు అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో గిరిజనసేవాలాల్ సేన ముఖ్య నాయకులు భూక్యా శోభన్‌బాబునాయక్, హుస్సేన్‌నాయక్, శంకర్‌నాయక్, బాబునాయక్‌తోపాటు అధిక సంఖ్యలో గిరిజన సేవాలాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్ళచెరువు ఆగస్టు 09 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, ఆరోగ్య హనుమంతుని ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, తమలపాకులతో విశేష అర్చనలు, హారతులు, భజనలు, గుడి సేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహనకృష్ణమాచార్యులు, నరగిరినాధుని నర్సింహాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయబావిలో పడి మహిళ మృతి

నేరేడుచర్లటౌన్ ఆగస్టు 09 ప్రభాతవార్త

ఒంటరి జీవితం, అనారోగ్య సమస్యలు తట్టుకోలేక నేరేడుచర్ల మున్సిపాలీకి చెందిన అనిరెడ్డి నాగమ్మ (60) మంగళవారం వ్యవసాయబావిలో పడి ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు నేరేడుచర్ల హెడ్‌కానిస్టేబుల్ శ్రీలత తెలిపారు. శ్రీలత వివరాల ప్రకారం నాగమ్మ భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. కుమారుడు లచ్చిరెడ్డి ఇంట్లో నుండి ఎటో వెళ్లిపోవడంతో పది సంవత్సరాలుగా ఒంటరి జీవితాన్ని గడుపుతుంది. దానికితోడు ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో జీవితంపై విరక్తి చెంది రామాపురం కోట్లగడ్డ వద్ద వ్యవసాయబావిలోకి దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మృతురాలి సోదరుడు కాంపెల్లి నారాయణరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## వజ్రోత్సవ వేడుకలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

నేరేడుచర్లటౌన్ ఆగస్టు 09 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భారత వజ్రోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనినేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డిలు కోరారు. మంగళవారం నేరేడుచర్ల మున్సిపాల్టీలో స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తహ వేడుకలపై నిర్వహించిన సన్నాహక సమావేశం జాతీయ జెండాలు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ వజ్రోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, సయ్యద్ బాషా, మేనేజర్ అశోక్‌రెడ్డి, ఏఈ ప్రవీణ్‌కుమార్, సిబ్బంది వీరారెడ్డి, శ్రీకాంత్, సైదులు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

నేరేడుచర్లరూరల్ ఆగస్టు 09 ప్రభాతవార్త

పార్లమెంట్‌లో విద్యుత్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఐ రైతుసంఘం ఆధ్వర్యంలో మంగళవారం నేరేడుచర్ల మండలం బోడల్‌దిన్న గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని అంబానీ, అదానీ కంపెనీలకు కట్టబెట్టే భాగంగానే విద్యుత్ సవరణ బిల్లును చేపడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, రైతుసంఘం మండల అధ్యక్షుడు కత్తి శ్రీనివాసరెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, రైతు సంఘం నాయకులు అంబటి భిక్షం, నరసయ్య, వెంకటరెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహర్రం

తిరుమలగిరి ఆగస్టు 09 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలతోపాటు మున్సిపాల్టీకేంద్రంలో హిందు, ముస్లిం తేడా లేకుండా ఘనంగా మొహర్రం పండుగ నిర్వహించారు. ఎన్నో ఏళ్ల నుండి సాంప్రదాయబద్ధంగా కుల, మతాలకతీతంగా హసేన్, హుస్సేన్ అంటూ 14వ శతాబ్దంలోనే మానవ హక్కులకోసం, ప్రజాస్వామ్య రక్షణను కాపాడటంకోసం వీరోచిత పోరాటాలు, చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ నేడు మొహర్రం పండుగను జరుపుకుంటున్నారు. ఈ పర్వదినాన హసేదులా అంటూ గ్రామాలలో ఊరంతా పండుగ జరుపుకుంటున్నారు. దానిలో భాగంగా గుండెపురి గ్రామంలో హిందు, ముస్లిం తేడా లేకుండా గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శ్రీకాంత్, మద్దెల సోమయ్య, అవిరబోయిన సైదులు, ఉప్పలయ్య, యాకన్న, మహేష్, ఉపేందర్, లాలు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ పాత్ర మరువలేనిది

**గరిడేపల్లి, ఆగస్టు 9, ప్రభతవార్త**

దేశ స్వాత ంత్ర్య సమరంలో సిపిఐ, దాని అనుబంధసంఘాలైన ఏఐటియుసిల పాత్ర మరువలేనిదని ఏఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ త్రిపురం సుధాకర్‌రెడ్డి అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు నిండిన సందర్భంగా సంఘం కార్యాలయం ముందు మంగళవారం జాతీయ పతాకాన్ని ఏఐటియుసి మండల అధ్యక్షులు బెజ్జం రమేష్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మహాత్మాగాంధీ నాయకత్వంలో ఆనాడు కొన్ని హక్కుల కోసమే పోరాటాన్ని పరిమితం చేస్తున్న సందర్భంగా 1920లోనే దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని సిపిఐ ఏఐటియుసి డిమాండ్ చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంతో సంబంధంలేనివారు నేడు దేశాన్ని పాలించడం మన దౌర్భాగ్యం అన్నారు. నేటికి సిపిఐ, ఏఐటియుసి ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యల కోసం స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్‌రెడ్డి, ఏఐటియుసి మండల కార్యదర్శి నందిపాటి వినోద్, డిడ్డి రమణమ్మ, నెమిలి వీరయ్య, పిట్ట శ్రీనివాస్, మాచర్ల బొందయ్య, బండ లక్ష్మమ్మ, ఆనందరావు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం విరమించుకోవాలి :సిపిఐ

**గరిడేపల్లి, ఆగస్టు 9 ప్రభతవార్త**

కేంద్ర ప్రభుత్వం విద్యుత్ వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తు మండలంలోని గానుగబండ గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో మంగళవా రం ప్రధాని మోడి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతు అన్ని పార్టీలు స్వ చ్ఛంద సంస్థలు, మేధావులు వ్యతిరేకించినప్పటికి వాటిని పెడచెవిన పెట్టి కేంద్రంలోని మోడి ప్రభుత్వం పార్లమెంటులో 2020 విద్యుత్ సవరణ బిల్లును ఆమోదిం చటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈబిల్లు ఆమోదం పొందితే గృహ వినియోగదారులు, సామాన్యులు విద్యుత్ వాడుకనే పరిస్థితి ఉండదన్నారు. వ్యవసాయ బావులకు విద్యుత్ మీటర్లు పెట్టడం ద్వారా రైతులు వ్యవసాయం చేసే పరిస్థితి ఉండదని తెలిపారు. దేశంలోని పేద ప్రజలకు, సామాన్యులకు మధ్యతరగతి కుటుంబాలకు, రైతులకు ఎంతో నష్టం కలిగించే ఈ విద్యుత్ సవరణ బిల్లును వెంటనే మోడి ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపి ఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, రైతుసంఘం అధ్యక్షులు మెండె వెంకటేశ్వర్లు, కార్యదర్శి జొన్నలగడ్డ తిరపయ్య, షేక్ పీర్‌సాహెబ్, పోకల నర్సింహారావు, లచ్చయ్య, పంగ నర్సింహారావు, లింగరాజు, వెంకటేశ్వర్లు, కాశయ్య, యాదయ్య, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**చింతపల్లి ఆగష్ట్ 09 ప్రభతవార్త**

చింతపల్లి మండలపరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన సందె ఏసు ద్విచక్ర వాహనంపై వెళుతూ రోడ్డు ప్రమాదానికి గురికావడంతో మాల్ వెంకటేశ్వరనగర్‌లోని పీపుల్స్ ఆస్పత్రిలో రెండురోజులు నుండి చికిత్స పొందుతున్నాడు.గ్రామానికి చెందిన సర ్పంచ్ కాయితి జీతేందర్‌రెడ్డి, మర్రి పాండురంగారావులు రోడ్డుప్రమాదానికి గురైన బాధితుడిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర ్పంచ్ వెంకటనర్సింహారావు, దాసరి శ్రీనివాస్‌యాదవ్, గంటెల శ్రీనివాస్ తదితరులున్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సందె ఏసుకు టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సొనగంటి గోవర్ధనాచారి, పులిపాల శేఖర్‌రెడ్డిలు రూ.10వేలను ఏసుకు ఆర్థ ిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెం ట జల్లా వెంకటేశ్వర్లు, జగదీష్‌గౌడ్, మేరిక శంకరయ్య, మేరిక చిన శంకర్, ఉడుత శంకర్, గంటెల బాబు తదిత రులున్నారు.

## తుల్జాభవాని మాత గుడిలో కిషన్‌నాయక్ ప్రత్యేక పూజలు

**చింతపల్లి ఆగష్టు 09 ప్రభతవార్త**

ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి, దేవరకొండ నియో జకవర్గ అఖిలభారత ఆదివాసీ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని వింజాపూర్‌లో గిరిజనులు ఏర్పాటు చేసుకున్న ఆదివాసీలు ఆరాధ్యదైవమైన తుల్జాభవాని అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి నిర్వాహకులు కిషన్‌నాయక్‌ను సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కేతావత్ గన్య, కొర్ర నరేందర్, దస్రు, కొర్ర లీలాధర్, కేతా వత్ మోహన్, నేనావత్ సక్రియ, కొర్ర శంకర్, నేనావత్ మోహన్, తులసీరామ్, కె.రమేష్, ఆర్.రఘు, ఆర్.మోహన్, పాండు, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతదేశ స్వతంత్ర వారోత్సవాలు

**హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్ట్ 09 ప్రభతవార్త**

భారతదేశ స్వతంత్ర వజ్రోత్సవాలు భారతదేశానికి స్వత ంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా వజ్రోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని బూరుగడ్డ మాచారం గ్రామంలో ఇంటింటికి జాతీయ జెండాలు పంచిన గ్రామసర్పంచ్ షేక్ సలీమా రంజాన్. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, కార్యదర్శి ఉపేందర్, షేక్ అలీ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మేళంపల్లి ఆగష్ట్ 09 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సం ఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహి ంచి స్వామివారి కళ్యాణంను తి లకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అ నంతరం తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు ని ర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధ ర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు

**నాగారం, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

నాగారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్లను వీధుల వంట ఊరేగింపు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. గ్రామంలో మొహరం పండుగను పురస్కరించుకొని కులమతాలకు కచ్చితంగా విచిత్ర వేషధారణలతో అలరించి గ్రామస్తులను ఆకట్టుకున్నారు. మొహరం పండుగను కులమతాలకు అతీతంగా నిర్వహించుకోవడం గర్వించదగ్గ విషయమని ప్రజలు అన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

**తుంగతుర్తి, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను గిరిజనులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కొమరం భీమ్, సేవాలాల్ మహారాజ్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అమృనాయక్, జిల్లా కార్యదర్శి రాజారాం నాయక్ మాట్లాడుతూ రాజ్యాంగం గిరిజనులకు అనేక హక్కులు కల్పించిందని, ప్రభుత్వాలు కూడా రాజ్యాంగానికి లోబడి గిరిజనులకు అనేక రాజకీయ, ఆర్థిక సామాజిక హక్కులను కల్పిస్తున్నాయని అన్నారు. ఆదివాసుల హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కొమరం భీమ్, సేవాలాల్ మహారాజ్లను ఆదర్శంగా తీసుకొని గిరిజన, ఆదివాసీల సంస్కృతిని పరిరక్షించుకోవాలని అన్నారు. అనంతరం గిరిజన ప్రజాప్రతినిధులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గుగులోతు వీరోజీ, లాకావత్ రాములు నాయక్, ఎంపీటీసీ ఆంగోతు నరేష్, ఉపసర్పంచ్ రమేష్ తో పాటు గిరిజన యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిని కలిసిన దేవాలయ నూతన పాలకవర్గం

**భూదాన్ పోచంపల్లి రూరల్, ఆగస్టు9, ప్రభాతవార్త:**



భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ నూతన పాలకవర్గం హైదరాబాద్ క్యాంప్ ఆఫీస్ లో మంగళవారం భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చిట్టి పోలు విజయలక్ష్మి శ్రీనివాసులు ను కలిశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సీత వెంకటేశం, దేవాలయ చైర్మన్ అంకం యాదగిరి, ధర్మకర్తల మండలి ప్ర తినిధులు బోగ రఘు , వనం ఉభయాకర్, గునిగంటి మల్లేశం గౌడ్ , చేరాల నరసింహ, చేరాల ప్రకాష్,గుర్రం రామకృష్ణ ,తంగెళ్ల దశరథ ,బండి మహేష్ గౌడ్, ఎడ్ల లింగస్వామి, బొమ్మ హరి శంకర్, జానకి రాములు, చిట్టి పో లు లక్ష్మీకాంత్, లింగాచారి, కార్తీక్, రాజు, శంకర్, నరసింహ, పెంటయ్య, పొ దుగు భారతం, ఇబ్రహీంపట్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పండ్లు పంపిణీ

**ఆలేరు టౌన్, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ 62వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో నియోజకవర్గం యూత్ ప్రధానకార్యదర్శి కర్రే అజయ్ అధ్వర్యంలో మంగళవారం జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు పర్రే రమేష్, ఊట్కూరి సురేష్ గౌడ్ దడిగే అనిల్, అంగిడి ఆంజనేయులు, టౌన్ యూత్ అధ్యక్షుడు జూకంటి సంపత్, యూత్ అధ్యక్షుడు కలకుంట్ల లోకేష్ నియోకవర్గ కార్యదర్శి బుగ్గ మహేష్, సిరిగిరి సాగర్, జెన్నే రవి, అలకుంట్ల రవి, లాలూ, ప్రసాద్, జానకి రామ్, సుంకరి విక్రమ్, కాసుల భాస్కర్, రాహుల్, పవన్, ప్రశాంత్, సంపత్ తదితురులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర స్ఫూర్తితోనే ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

**డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

స్వాతంత్ర స్ఫూర్తితోనే ప్రజా సమస్యలపై ప్రజలు ఉద్యమించాలని డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆజాద్ గౌరవ పాదయాత్రను ఆయన ప్రారంభించారు. భూదాన్ పోచంపల్లి నుండి జూలూరు రుద్రవెల్లి, రాఘవపురం వరకు పాదయాత్ర కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాలు అయిన సందర్భంగా గ్రామాల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసు కొంటూ పాదయాత్ర చేస్తున్నామని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ రాజీవ్ గాంధీ ఎనలేని సేవలు అందించారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి ఉప్పునూతల వెంకటేశం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి , పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు గుని గంటి రమేష్ గౌడ్, బండారు ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అని రెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య , నాయకులు భారత వాసుదేవ్,భారత లవ కుమార్ , సురపల్లి రమేష్ , మక్తల వెంకటేశం, కుక్క కుమార్, రాజిరెడ్డి, సురపల్లి రాము, రావుల అనిల్, చే రాల సుదీర్, జయసూర్య, రమణారెడ్డి, , కొండమడుగు భీమయ్య, మెరుగు శశికళ,, నీలమ్మ, అంజమ్మ,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక మొహరం: బైరు నాగరాజుగౌడ్

**సూర్యాపేట, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

త్యాగానికి ప్రతీక మొహరం అని జిల్లా కాంగ్రెస్ నాయకులు బైరు నాగరాజుగౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్, పూల సెంటర్, అలంకార్ రోడ్, గౌన్స్ బజార్ ప్రాంతాల్లో మంగళవారం మొహరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద మసీదు దగ్గరలో ఉన్న పీర్ల కొట్టం వద్ద పీర్లకు చక్కెర, గంధం, కొబ్బరిగిన్నెలు, దట్టీలు, పూల దండలు సమర్పించి ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. సాంబ్రాణి దూపంతో ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సవారీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణ, గ్రామాలలో ప్రధాన వీధుల్లో పీర్లను ఊరేగించి, మసీదుకు చేరుస్తారు. సాయంత్రం పీర్లను ఊరేగింపుగా స్థానిక పీఎస్ఆర్ సెంటర్‌కు తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

## ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

**కోదాడ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేడుకల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణ తపాలా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో జాతీయ జెండాలు ప్రదర్శిస్తూ ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ పోస్టుమాస్టర్ రవి మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఎగురవేయాలన్నారు. జాతీయ జెండాలు కోదాడ పోస్టాఫీస్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ పోస్టాఫీస్ పరిధిలోని అన్ని గ్రామాల తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థుల గాంధీ సినిమా ప్రదర్శన

**కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో జాతీయ భావం పెంపొందించేందుకు ప్రభుత్వం గాంధీ సినిమాను పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శింపజేస్తుందని మండల విద్యాశాఖ అధికారి ఎండి సలీం షరీఫ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకల సందర్భంగా సినిమా ప్రదర్శిస్తున్న సినిమా థియేటర్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రధానోపాధ్యాయులు సినిమా చూపించి ఇళ్లకు చేర్చాలన్నారు. నేటి నుండి ఈ నెల 22వ తేదీ వరకు గాంధీ సినిమాను ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు షెడ్యూలు ప్రకారం సినిమా చూపిస్తున్నట్లు తెలిపారు. తొలిరోజు 3420 మంది విద్యార్థులు చిలుకూరు, అనంతగిరి, కోదాడ మండలాల్లోని 29 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తిలకించినట్లు తెలిపారు. ఇందుకు గాను 77 బస్సులు విద్యార్థులకు తరలించేందుకు ప్రభుత్వం రవాణా శాఖ ద్వారా ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దీక్షకు రాజకీయ పక్షాల సంఘీభావం

**నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త**

ఎబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరహార దీక్షలకు పలు రాజకీయ పక్షాల నాయకులు మంగళవారం సంఘీభావం ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్, నాయకులు కంభంపాటి శ్రీను తదితరులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టగణుపుల మోషయ్య, ఉపేందర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో అభివృద్ధి పేరుతో రాజకీయ చదరంగం

**ఉప ఎన్నిక వస్తే బీసీలకు సీటు దక్కేనా?**

**ఎవరికి వారే తమ పార్టీల ఉనికిని చాటేందుకు కసరత్తు**

**మునుగోడు బీసీ ఓటర్లు మేల్కొండి**

మునుగోడు, ఆగస్టు 8 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని చండూరు మండల కేంద్రంలో ఈ నెల 5వ తేదీన జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశ బహిరంగ సభకు హాజరైన కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రసంగంలో మునుగోడు నియోజకవర్గంలోని మౌళిక వసతులు, స్థితిగతులపై, ప్రజల సౌకర్యాలను గుర్తించకుండా తమ పార్టీల ఉనికిని చాటేందుకు విమర్శలతోనే సభ ముందుకు సాగింది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ, శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాడని, శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు భుజాలపై మోసి పల్లకిలో పంపిస్తే కన్నతల్లి లాంటి పార్టీని మోసం చేసి కాంట్రాక్టుల కొరకు అమిత్‌షా వద్ద చేరి బిజెపి పార్టీలో చేరుతున్నారని దుమ్మెత్తిపోశారు. మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న వసతులను గుర్తించకుండా విమర్శలతోనే సభ మార్మోగింది. ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో అత్యంత ప్రత్యేకమైన స్థానంగా గుర్తింపు ఉన్న మునుగోడు నియోజకవర్గం. ఈ నియోజవర్గంలో 85 శాతం మంది బీసీలు ఉన్నారు. అయినా 1967 నుండి నేటి వరకు నియోజకవర్గంలో రెడ్లు ఆధిపత్య వహిస్తున్నారు.

**మునుగోడు అభివృద్ధిలో ఆమడదూరం:**

మునుగోడు రూపురేఖలు మార్చాలంటే ఉప ఎన్నికలతోనే సాధ్యం. నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలి. చర్లగూడెం, లక్ష్మాపురం భూనిర్వాసితులు రోడ్డున పడ్డారు. నియోజకవర్గంలో రోడ్డు సౌకర్యం అంతంత మాత్రమే. వితంతువులకు, వృద్దులు, నేతన్నలకు ఫించన్లు పెండింగ్‌లోనే ఉన్నాయి. మునుగోడు నియోజకవర్గంలో అనేక సమస్యలతో ప్రజలు కొట్టుమిట్టాడుతుంటే రాజకీయ పార్టీలు మాత్రం ప్రతిపక్ష పార్టీలతో ఢీ అంటే ఢీ అని ప్రసంగిస్తున్నాయి.

**మునుగోడు నియోజకవర్గ బీసీ ఓటర్లు మేల్కొండి:**

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో త్వరలో మునుగోడు అసెంబ్లీకి ఉప ఎన్నిక రాబోతుంది. తెలంగాణ రాజకీయాల్లో ఈ ఉప ఎన్నిక అత్యంత కీలకం కాబోతుంది. మునుగోడు ఉప ఎన్నిక ఫలితమే తెలంగాణ భవిష్యత్ రాజకీయ చిత్రానికి సాక్ష్యంగా నిలవనుంది. అందుకే మునుగోడు నియోజకవర్గ బీసీ ఓటర్లు ఏకం కావాల్సిన పరిస్థితి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలోనే బీసీ ఓటర్లు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం మునుగోడు. రాష్ట్రంలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ బీసీ ఓటర్లు 50 శాతం వరకు ఉండగా మునుగోడులో మొత్తం ఓటర్లు 2 లక్షల 27 వేల మంది ఉన్నారు. ఇందులో బీసీ ఓటర్లు 1.50 లక్షలకు పైగానే ఉన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓటరు మరో 55 వేల వరకు ఉన్నారు. నియోజకవర్గంలోని మొత్తం ఓటర్లలో 92 శాతం అంటే 2 లక్షలకు పైగా బడుగు బలహీనవర్గాలకు చెందిన ఓటర్లు ఉన్నారు. 90 శాతానికి పైగా ఓటర్లు ఉన్నా మునుగోడు నుండి ఇప్పటి వరకు బడుగు బలహీన వర్గాల నుండి ఒక్కరు కూడా ఎమ్మెల్యే కాలేదు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గం 1967లో ఏర్పడింది. ఇప్పటి వరకు 12 సార్లు ఎన్నికలు జరిగాయి. అంయితే మొత్తం 12 సార్లు అగ్రవర్ణాల వారే ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఎనిమిది సార్లు రెడ్లు గెలవగా నాలుగు సార్లు వెలమ నేతలు గెలిచారు. రెడ్డి ఓటర్ల సంఖ్య 7690 ఉండగా వారి శాతం కేవలం 3.5 శాతం మాత్రమే. వెలమల ఓట్లు కేవలం 2360 కాగా 1.1 శాతం మాత్రమే వెలమ ఓటర్లు ఉన్నారు. 90 శాతానికి పైగా ఉన్న బడుగు బలహీన వర్గాల నుండి మాత్రం ఇప్పటి వరకు ఒక్కరు కూడా మునుగోడు నుండి అసెంబ్లీలో అడుగు పెట్టలేదు. ఇది బీసీల దౌర్భాగ్యాన్ని సూచిస్తుంది. గతంలో బీసీ వర్గాల్లో చైతన్యం ఎక్కువగా లేకపోవడంతో అగ్రవర్ణాల వారు ఆడిందే ఆటగా సాగింది. ప్రస్తుతం పరిస్థితి మారిపోయింది. బీసీల్లో చైతన్యం పెరిగింది. మునుగోడు ఉప ఎన్నికల్లో బీసీ వర్గాలు సత్తా చూపించాల్సిన సమయం ఆసన్నమైంది. నియోజకవర్గంలోని బడుగు నేతలంతా ఏకమై బీసీ నేతను అసెంబ్లీకి పంపించాల్సిన సమయం ఆసన్నమైంది. నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాల ఓటర్లు ఈ విషయంలో క్లారిటీగానే ఉన్నారు. బీసీలంతా ఏకమైతే ఖచ్చితంగా అన్ని పార్టీలు బీసీ నేతలనే బరిలోకి దింపే పరిస్థితి వస్తుంది. అలా వచ్చేలా అన్ని పార్టీల అధిష్టానాలపై ఒత్తిడి పెంచాలి. నాగార్జునసాగర్, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో బీసీ వాదం బలంగా పనిచేసి ఫలితాన్నిచ్చింది. నాగార్జునసాగర్‌లో జానారెడ్డిని ఓడించేందుకు కెసిఆర్ బీసీ కార్డును ఎంచుకుని సఫలీకృతం అయ్యారు. హుజూరాబాద్‌లోనూ బీసీవాదం బలంగా వినిపించడంతో రెండు ప్రధాన పార్టీలు ఆ వర్గాలనే బరిలోకి దింపాయి. నాగార్జునసాగర్, హుజూరాబాద్ తరహాలోనే మునుగోడులోనూ బీసీ జెండా ఎగురవేసే సువర్ణ అవకాశం బడుగు బలహీన వర్గాలకు వచ్చింది. బీసీ నేతలు, ఓటర్లు ఏకమైతే పార్టీలు దిగిరాక తప్పదు. బీసీ నేతకు టిక్కెట్ ఇవ్వక తప్పదు. ఆ దిశగా బీసీ నేతలు కార్యాచరణ మొదలుపెట్టాలి. బీసీలను విస్మరిస్తే తమ సత్తా చూపిస్తామని హెచ్చరించాలి. బీసీల అడ్డా మునుగోడు నుండి బడుగు బలహీనవర్గాల నేతను అసెంబ్లీకి పంపాలి.

## రాజగోపాల్ రాజీనామా దెబ్బకు కొత్త ఫించన్లు

చండూరు రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా దెబ్బకు ముఖ్యమంత్రి కెసిఆర్ దిగి వచ్చి ఈ నెల 15 నుండి ఆసరా కొత్త ఫించన్లు ఇస్తున్నాడని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చండూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల క్రితం ఇవ్వాల్సిన నూతన ఫించన్లను ఇవ్వకుండా ప్రజా సమస్యల పట్ల, ఎన్నికల హామీల పట్ల కెసిఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆయన అన్నారు. కొత్త ఫించన్లు రావడం రాజగోపాల్‌రెడ్డి చలువేనని, మునుగోడులో ఉప ఎన్నిక రాకపోతే ఇప్పట్లో కొత్త ఫించన్లు వచ్చే పరిస్థితి ఉండేది కాదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## 11న 2కె ఫ్రీడమ్ రన్

నిడమనూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 6 గంటలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద నుండి 3వ నెంబర్ కాలువ పార్వతీపురం స్టేజి వరకు 2కె ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శోభన్‌బాబు తెలిపారు. అందరూ జాతీయ జెండాలను పట్టుకుని, వైట్ టీ షర్టులు ధరించి ఫ్రీడమ్ రన్‌లో పాల్గొనాలన్నారు. మండలంలోని యువకులు, ఉత్సాహవంతులు, పెద్దలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఫ్రీడమ్ రన్‌ను విజయవంతం చేయాలి

చండూరు రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 6 గంటలకు స్థానిక ఉన్నత పాఠశాల నుండి అంగడిపేట వరకు 2కె ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. అందరూ జాతీయ జెండాలను పట్టుకుని ఫ్రీడమ్ రన్‌లో పాల్గొనాలన్నారు. మండలంలోని యువకులు, ఉత్సాహవంతులు, పెద్దలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో 11న ఫ్రీడమ్ రన్

మునుగోడు, ఆగస్టు 9 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 6 గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుండి కమ్మగూడెం మేరీమాత విగ్రహం వరకు 2కె ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సతీష్‌రెడ్డి తెలిపారు.

## బీబీనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్యామ్‌గౌడ్ రాజీనామా

బీబీనగర్, ఆగస్టు 9 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటోళ్ల శ్యామ్‌గౌడ్ రాజీనామా చేస్తూ టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి లేఖ పంపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సభ్యులు, టి.పిసిసి స్టార్ కంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని పార్టీలో వ్యక్తిగత దూషణలు, పార్టీలో ఆయనకు జరుగుతున్న అవమానాలను భరించలేక ఒక అభిమానిగా నన్ను ఎంతో కలచివేసిందన్నారు. దీన్ని తట్టుకోలేకనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా మొహరం వేడుకలు

భువనగిరి, ఆగస్టు 09 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణ పరిసర ప్రాంతాల్లో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుల, మతాలకు అతీతంగా పీర్లతో ఊరేగింపులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ మండలంలో పీర్ల ఊరేగింపుతో గ్రామాలు దద్దరిల్లాయి. ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు పీర్లకు దట్టీలు కట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాలు మరువలేనివి

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 09 ప్రభాతవార్త :

మహనీయుల త్యాగాలు, గొప్పతనం నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో 75 సంవత్సరాల భారత సాతంత్ర వేడుకలు పుస్కరించుకుని ఈ నెల 9 నుండి 15 వరకు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో చేపట్టిన ఆజాదికా గౌరవ్ యాత్ర పాదయాత్ర పోచంపల్లి నుండి ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ప్రభుత్వాల హయాంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పాలకులు ప్రజల సమస్యల పైన దృష్టిపెట్టి దేశ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. అనంతరం ముక్తాపూర్ గ్రామంలో వివిద పార్టీలకు చెందిన పలువురు అనీల్‌కుమార్ రెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తడక వెంకటేశం, ఉప్పునూతన వెంకటేశం, సామ మదుసూదన్‌రెడ్డి, మర్రి నర్సింహరెడ్డి, మండల పార్టీ నా యకులు పాక మల్లేశ్ యాదవ్, గునిగంటి రమేష్, బండారు ప్రకాష్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, వంగూరి పాండు, కీర్తి సంజీవ, రావుల అనీల్, గునిగంటి వెం కటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

బొమ్మలరామారం, ఆగస్టు 09 ప్రభాతవార్త :

మండలంలోని ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో తమ ఇంటిపా జాతీయ జెండాను ఎగురవేయాలని ఎంపిపి చిమ్ముల సుదీర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 75వ వజ్రోత్సవ స్వతంత్ర వేడుకల సందర్భంగా ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో వ జ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలానికి కేటాయించిన 7700 జెండాలను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ వెంటేశ్వర్లు, ఆయా గ్రామ పంచాయతీల సెక్రెటరీలు పాల్గొన్నారు.

## సేవ సమితి ఆద్వర్యంలో మొక్కల పంపిణి

గుండాల, ఆగస్టు 09 ప్రభాతవార్త :

నూనెగూడెం సేవ సమితి ఆద్వర్యంలో మంగళవారం నూనెగూడెం గ్రామంలో మొక్కల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సేవా సంస్థ ముందుకు రావడం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూనం రమేష్, నూనెగూడెం సేవా సంఘం అధ్యక్షులు ఆలేటి కృష్ణారెడ్డి, కార్యదర్శి అండెం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బండి ఎల్లయ్య, కోశాధికారి ఎండి.అన్వర్, సునీ డైరెక్టర్ లింగాల సంజీవ, కార్యవర్గ సభ్యులు మలిపెద్ది మాధవరెడ్డి, మత్స్య వివాకర్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సంక్షేమ పాలనలో ఇతర పార్టీల నేతలు టిఆర్ఎస్‌లో చేరికలు

మోటకొండూర్, ఆగస్టు 09 ప్రభాతవార్త :

కేసిఆర్ సంక్షేమ పాలనలో ఇతర పార్టీల నాయకులు టిఆర్ఎస్ పార్టీ చేరారని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల కేంద్రంతో పాటు ఇక్కుర్తి, మాటూరు గ్రామాల్లోని సిపిఎం, టిడిపి కాంగ్రెస్ పార్టీల నుండి 200 మంది మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య ఆద్వర్యంలో టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ ఆహయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాలే టిఆర్ఎస్ పార్టీ గెలిపు నాంధి అన్నారు. కేసిఆర్ ముచ్చటగా 3వ సారి ముఖ్యమంత్రి కావడం తద్యమని అన్నారు.

## 30 సైకిళ్ళు, 25 కుట్టు మిషన్‌లు పంపిణి

భువనగిరి, ఆగస్టు 09 ప్రభాతవార్త :

రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ సౌజన్యంతో సమకూర్చిన స్కూల్ పిల్లలకు 30 సైకిళ్లు, పేద మహిళలకు 25 కుట్టు మిషన్‌లు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతి, అడీషనల్ కలెక్టర్ దీపక్‌తివారి చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సద్ది వెంకట్‌రెడ్డి, పిడిజి డా.టి.రంగయ్య, చైర్మన్ డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ జి.జ్ఞాన ప్రకాష్‌రెడ్డి, క్లబ్ ట్రైనర్ దిడ్డి బాలాజి, మందడి వెంకట్‌రెడ్డి, దికొండ వెంకటేశ్, మందడి జనార్ధన్‌రెడ్డి, పక్కీరు కొండల్‌రెడ్డి, ఎండి.హనీఫ్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నోట్ పుస్తకాల పంపిణి

భువనగిరి, ఆగస్టు 09 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో అఖిల భారత యువజన కాంగ్రెస్ 62వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యువజన కాంగ్రెస్ మాజి రాష్ట్ర కార్యదర్శి పడిగెల ప్రదీప్ ఆద్వర్యంలో ఎస్సి హాస్టల్‌లో డిగ్రీ, పిజి, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థినీలకు నోట్ బుక్స్ పంపిణి కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్‌గౌడ్, భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి ముత్యాల మనోజ్, కాకునూరి మహేందర్, నవీన్ యాదవ్, దర్గాయి దేవేందర్, సాయి, ప్రభాకర్ విద్యార్థీనీలు తదితరులు పాల్గొన్నారు.

## బస్‌పాస్ మేళను సద్వినియోగం చేసుకోండి

అడ్డగూడూర్, ఆగస్టు 09 ప్రభాతవార్త :

మండలంలోని పలు గ్రామాలలోని విద్యార్థులు, దివ్యాంగులు, జర్నలిస్టులు 10వ తేది బుధవారం మోత్కూర్ బస్‌స్టాండ్ వద్ద బస్ పాస్ మేళ యాదగిరిగుట్ట డిపో ఆద్వర్యంలో ఉంటుందని మోత్కూర్, గుండాల, అడ్డగూడూర్ మండల పరిధిలోని వారు సద్వినియోగం చేసుకోవాలని, కొత్త బస్‌పాస్‌ల రెన్యువల్, ఉద్యోగులకు, వ్యాపారస్తులకు నెలవారి టికెట్లు, బస్‌పాసులు అందజేయబడునని మోత్కూర్ బస్టాండ్ ఇంచార్జ అనంతుల శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా ఆంజనేయస్వామికి ఆకుపూజ

కోదాడ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

పట్టణంలో వేంచేసియున్న శ్రీ మది వ్రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామి ఆలయంలో ఆరవ మంగళవారం స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ, హారతి వంటి కార్యక్రమాలను కన్నుల పండుగగా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ అధ్యక్షుడు జుకూరు అంజయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, వీరేపల్లి రామారావు, దాతలు బీదెళ్ళ కృష్ణమూర్తి అండ్ సన్స్, మంచికంటి గాంధీ, దేవరశెట్టి కృష్ణ, సిద్దర్గుప్తా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 75 ఏళ్ల స్వతంత్ర వనిలో గాంధీ వేషధారణలో భిక్షాటన చేస్తున్న బాలుడు

కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



ఒకవైపు దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న సందర్భంగా భారత ప్రభుత్వం పెద్ద ఎత్తున వజ్రోత్సవ వేడుకలు, ఆజాదీకా అమృత్ మహోత్సవ్ పేరుతో నిర్వహిస్తుంటే కోదాడ పట్టణంలో ఒక తల్లి పొట్టకూటి కోసం చంటి పిల్లవాడిని గాంధీ వేషధారణ చేసి భిక్షాటన చేస్తూ కనిపించడం గమనార్హం. రోడ్డు వెంట వెళ్లే వారు ఆ బాలుడిని ఆసక్తిగా చూస్తూ ధర్మం చేస్తూ స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అయినా పేదరికం పోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం ఇదేనా అని వాపోతున్నారు. కోట్ల రూపాయలు కుంభకోణాలు చేసే రాజకీయ నాయకుల వల్లే దేశానికి ఈ అధోగతి పట్టిందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

### మున్సిపాలిటీశాఖ మంత్రి, నల్లగొండ ఎంపిలకు ఘోర అవమానం

కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



కోదాడ మున్సిపాలిటీ కార్యాలయంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలకు అవమానం జరిగింది. కార్యక్రమం సందర్భంగా రూపొందించిన ఫ్లెక్సీలో పురపాలకశాఖ మంత్రి కెటిఆర్, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫోటోలు లేకపోవడంతో కార్యక్రమానికి వచ్చిన పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ సిబ్బంది ఒక్కసారిగా అవాక్కయ్యారు.

## నిజమైన అర్హులకు ఇళ్లు కేటాయించాలి

మునగాల, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకోవ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిజమైన అర్హులకు ఇవ్వాలని టిఆర్ఎస్ మండల కార్మిక విభాగం అధ్యక్షుడు చిరా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అర్హులైన వారికి కాకుండా థర్డ్ పార్టీ ఎంక్వైరీలో అనర్హులను గుర్తించిన దానిని ఆయన తీవ్రంగా ఖండించారు. సిఎం కెసిఆర్ ఆకాంక్ష మేరకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇండ్లు, ఇంటి స్థలం లేనటువంటి పేదలకు ఇవ్వాలని ఆదేశాల మేరకు చేపట్టిన రెండు పడక గదుల ఇళ్లను వ్యవసాయ భూములు ఉండి, ఇంటి స్థలాలు ఉండి, గతంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న వారిని కూడా లబ్దిదారులుగా గుర్తించడంలో రెవిన్యూ అధికారుల పాత్ర బాగాలేదని, ఆ థర్డ్ పార్టీ ఎంక్వైరీ అంతా బూటకమన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ దృష్టికి తీసుకుపోతామని, అనర్హులుగా గుర్తించిన వారిపై తిరిగి విచారణ చేసి నిజమైన అర్హులను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ చిన్న వెంకన్న, వార్డు సభ్యులు చిర్ర నిర్మల, మునగలేటి వీరబాబు, ఎస్ఎంసి చైర్మన్ చిర్ర వెంకన్న, మునగలేటి తిరపయ్య, చిర్ర వీరబాబు, సిర్ర సాయన్న, లింగయ్య, ఉప్పరి లింగయ్య, బొడ్డుపల్లి మైసయ్య, కుడుముల వీరయ్య, కుడుముల రాంబాబు, మునగలేటి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు

నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో మొహరం పర్వదిన వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీర్ల చావిడిలను ఆకర్షణీయంగా అలంకరించి వేడుకలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. గ్రామ వీధుల గుండా పీర్ల ఊరేగింపు నిర్వహించారు. నడిగూడెం, రామాపురం, శ్రీరంగాపురం, వల్లాపురం, సిరిపురం, చెన్నకేశవాపురం తదితర గ్రామాల్లో వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నడిగూడెంలో మొహరం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీక మొహరం అన్నారు. మొహరం ప్రాధాన్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

అనంతగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా అనంతగిరి పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదిన ఫ్రీడమ్ రన్, 16న సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఫ్రీడమ్ రన్‌ను అనంతగిరి ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి ఖానాపురం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల్లో ప్రధాన సెంటర్ల వద్ద 16వ తేదిన జాతీయ గీతాలాపన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

## వజ్రోత్సవాల్లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలి

కోదాడ రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త



యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం కోదాడ పురపాలక సంఘ కార్యాలయంలో 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రజల్లో జాతీయ భావం పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ దేశాల్లోనే ఏ దేశానికి లేనటువంటి మువ్వన్నెల జెండా తయారు చేసిన ఘనత కోదాడ నియోజకవర్గంలోని నడిగూడెం గ్రామానిదేనన్నారు. జాతీయ ఉద్యమ నాయకులు పింగళి వెంకయ్య రాజా వారి కోటలో ఉండి జాతీయ పతాకాన్ని తయారు చేసి కోదాడ ప్రాంత కీర్తిని జాతీయ స్థాయిలో తీసుకెళ్లారన్నారు. వజ్రోత్సవ వేడుకల్లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటిపైన జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ భావాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెద్దవూర, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిలారి మురళి యాదవ్, సీనియర్ నాయకులు పూరె వెంకన్న, కోట అంజి, రవిగౌడ్, హనుమంతరెడ్డి, రంజాన్, మల్లి, శంకర్, ఊరె లక్ష్మణ్, శివ, కోళ్ల సైదులు, రాజు, చిన్ని, జోష్, కొండలు, సాంబ, మురళి, అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 11న 2కె ఫ్రీడమ్ రన్

పెద్దవూర, ఆగస్టు 9 ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను త్యాగాలను స్మరించుకుంటూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న ఉదయం 7:30 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుండి సంగారం గ్రామ స్టేజి వరకు 2కె ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ పరమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగార్జునసాగర్ సిఐ, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారన్నారు. మండలంలోని యువకులు, ఉత్సాహవంతులు, పెద్దలు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు వజ్రోత్సవాలను నిర్వహించాలి

మునుగోడు, ఆగస్టు 9 ప్రభాతవార్త

జాతీయ సమైక్యతను పెంపొందించే విధంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, ఎంపీడీవో యాకూబ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలు సన్నాహక సమావేశంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయితీలకు మూడు వేల జాతీయ జెండాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి కానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వి సప్తాహ వేడుకలు నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా 15 రోజుల పాటు నిర్వహించనున్న ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, యువతీ యువకులు ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేసే విధంగా ఎంతో ఉత్సాహంగా పాల్గొనేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎపీవో శ్రీను, ఎపిఎం శ్రీదేవి, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సిసిలు పాల్గొన్నారు.

## మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలు

పెద్దవూర, ఆగస్టు 9 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హైకోర్టు అడ్వకేట్ మన్నెం రంజిత్ యాదవ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడ్డి లింగయ్య, సర్పంచ్‌లు చామకూరి లింగారెడ్డి, ప్రభావతి సంజీవరెడ్డి, శంకర్‌నాయక్, నరాల కొండయ్య, రాజశేఖర్, రవినాయక్, మన్నెం రాము, కంసాని వంశీ, పల్లెబోయిన నాగార్జున యాదవ్, మెండె శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఎన్ని వచ్చినా మునుగోడులో టిఆర్ఎస్‌దే గెలుపు

మర్రిగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఎన్నికలు ఎన్ని వచ్చినా మునుగోడు నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీదే గెలుపు అని, ప్రభుత్వ సంక్షేమాలను దృష్టిలో పెట్టుకుని మునుగోడు ప్రజలు టిఆర్ఎస్ పార్టీ వైపే విజయం కోసం ఎదురు చూస్తున్నారని దళిత బంధు జిల్లా కమిటీ సభ్యులు లఫంగి నర్సింహా అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గత మూడు సంవత్సరాల్లో మునుగోడు నియోజకవర్గ ప్రజలకు, అభివృద్ధి పనులకు దూరంగా ఉంటూ ఈ నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నాయకుడి యొక్క లక్ష్యమని, పార్టీ మారినంత మాత్రాన అభివృద్ధి చెందుతుందనే అపోహలు మానుకోవాలని సూచించారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ప్రజల అవసరాల మేరకు ఆదుకుంటున్నారే కానీ రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉంటూ ఎన్నడు కూడా మర్రిగూడ మండల ప్రజలకు గానీ, చర్లగూడ, కిష్టరాయినిపల్లి ప్రాజెక్టుల ముంపు బాధితులకు గానీ అండగా ఉన్న దాఖలాలు లేవన్నారు. తన అవసరాల కోసమే పార్టీ మారుతూ మునుగోడు ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడనే విషయాన్ని నియోజకవర్గ ప్రజలు గుర్తించారన్నారు. ఆయన వెంట జిల్లా కృష్ణయ్య, జిల్లా రాజు, లఫంగి భిక్షం, నడిమింటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

మర్రిగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఎబిసిడి వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం 14వ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని నేటికీ బిల్లు ప్రవేశపెట్టకుండా మాదిగలను మోసం చేస్తుందన్నారు. బిజెపి బహిరంగ సభలో నిరసన వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులపై ఆర్ఎస్ఎస్, ఎబివిపి నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయాలని అద్వానీ, సుష్మాస్వరాజ్, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డి మాట్లాడిన సందర్భాన్ని, మాట ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ ఎస్సీ వర్గీకరణకు బిజెపి కట్టుబడి ఉంటే మాదిగలకు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలంగాణలో బిజెపిని రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరిస్తూ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ పల్లెల్లో బిజెపి నాయకులను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల ఇంచార్జి జిల్లా తిరుమలేష్, అధ్యక్షులు దామెర సత్తయ్య, గ్యార శ్రీను, రమేష్, కళ్యాణ్, నక్క యాదయ్య, హరి, మహేష్, వరకాల యాదయ్య, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం సంబరాలు

శాలిగౌరారం, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాల్లో మొహరం సంబరాలు ఊపందుకున్నాయి. బైరవునిబండ, రామానుజపురం, ఉప్పలంచ గ్రామాల్లో పీర్ల పండుగ సందర్భంగా పెద్ద ఎత్తున సవారీలు చేసి అంగరంగ వైభవంగా మొహరం సంబరాలు నిర్వహించారు. ఈ పండుగకు మంగళవారం ఆఖరి దినం కావడంతో తెల్లవారుజామున 6 గంటల సమయంలోనే పీర్లతో ఊరంతా తిరిగి వారి సిద్ధాంతం ప్రకారం పూజలు నిర్వహించి ముగించేశారు. సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు ఆయా గ్రామాల నడిబొడ్డున అంగరంగ వైభవంగా ఆలావ్ ఏర్పాటు చేసి చుట్టూ ప్రదక్షిణలతో ఆడి పాడి పండుగను ముగించేశారు. ఈ కార్యక్రమంలో బైరవునిబండ ఎంపిటిసి కొత్త శంకర్‌రెడ్డి, కొత్త వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, యాస యాదయ్య, చిలుకూరి యాదయ్య, హుస్సేన్‌రాజు, మధు, శంకర్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## లఫంగి నర్సింహకు కోవిడ్ వారియర్ సర్టిఫికెట్ ప్రధానం

మర్రిగూడ, ఆగస్టు 9 ప్రభాతవార్త

దళిత బంధు జిల్లా కమిటీ సభ్యులు లఫంగి నర్సింహ కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించి ది లీడర్స్ పేజ్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో సర్టిఫికెట్ ఆఫ్ పొలిటికల్ బయోడేటా, కోవిడ్ వారియర్ సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లీడర్స్ పేజ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లఫంగి నర్సింహ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సంస్థ వారు సర్టిఫికెట్‌ను ప్రధానం చేయడం సంతోషంగా ఉందన్నారు.

# ప్రేమను అంగీకరించకపోవడంతో బ్లేడ్‌తో అమ్మాయిపై యువకుడి దాడి

**నల్లగొండ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలో మంగళవారం తన ప్రేమను అంగీకరించలేదనే కోపంతో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ప్రేమ పేరుతో గత ఏడు నెలల నుంచి వేదిస్తున్న నిందితుడు అమ్మాయితో మాట్లాడుకుందాం రా అని పిలిచి బ్లేడత్‌లో విచక్షన రహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలై ఆసుపత్రికి స్నేహితులు తరలించిన సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దేవరకొండ రోడ్డులో గల హరితహోటల్ వెనుక భాగంలో నివసిస్తున్న రోహిత్ అనే యువకుడు గత ఏడు నెలల నుండి పానగల్‌కు చెందిన అమ్మాయిని ప్రేమతో వేదించడం జరుగుతుందని సదరు అమ్మాయి ఫారెస్ట్ ఆఫీస్ వద్ద తన స్నేహితురాలిని కలిసేందుకు వచ్చిన అమ్మాయిని ఆకతాయి అయిన రోహిత్ స్నేహితురాలు అయిన అమ్మాయిని 20నిమిషాలు మాట్లాడి ఇంటి పక్కకు తీసుకెళ్లి తన వెంట తెచ్చుకున్న బ్లేడ్‌తో ఆమెతో విచరక్షణ రహితంగా కడుపులో, చేతులపై, కాళ్లపై, ముఖంపైన గీచి అక్కడి నుండి వాహనంపై పారిపోయాడు. ఇది గమనించిన స్నేహితులు అమ్మాయిని మెరుగైన వైద్యం కోసం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ అమ్మాయి ఆరోగ్యం బాగానే ఉందని తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు వన్‌టౌన్ సిఐ గోపి తెలిపారు.

# నల్లగొండలో అన్నపూర్ణ క్యాంటీన్ ప్రారంభం

**-రూ.5కే అద్భుతమైన భోజనం**



క్యాంటీన్‌లో మున్సిపల్ కార్మికులకు అన్నదానం చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

**నల్లగొండ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

రూ.5లకే ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించడం అభినందనీయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. నల్లగొండ పురపాలక సంఘం సౌజన్యంతో ఏర్పాటు చేసిన అన్నపూర్ణ క్యాంటీన్‌ను పట్టణంలోని ప్రకాశం బజార్‌లో ఇమిరాల్డ్ పార్క్‌ను కూడా మంగళవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నపూర్ణ క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి రూ.5లకే భోజనం అందించడం సాహసోపేతమైనదని పేర్కొన్నారు. రూ.5ల చొప్పున ప్రతిరోజు 500ల మందికి అందించనున్న భోజనం ఖర్చు నల్లగొండ పురపాలక సంఘానికి నెలవారీగా రూ.3.23లక్షల ఖర్చు అవుతుందన్నారు. ఆదివారాలు, ప్రభుత్వ సెలవు దినాలలో తప్ప మిగతా 26రోజులలో క్యాంటీన్‌లో భోజనం అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు చర్యలు తీసుకుంటారన్నారు. పేదలకు ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇటువంటి క్యాంటీన్‌ల ద్వారా భోజనం అందిస్తున్న సంస్థను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, నల్లగొండ, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి , భాస్కర్‌రావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ రేమా రాజేశ్వరీ, మునిసిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మున్సిపల్ కమీషన్ కెవి.రమణాచారి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీను, పిల్లి రామరాజు, కౌన్సిలర్లు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భోజనం చేసిన ఇన్‌చార్జీ కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ రెమా రాజేశ్వరీ, కమీషనర్ రమణాచారి

# స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా ఎస్పీ రెమా రాజేశ్వరీ

**నల్లగొండ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

75 సంవత్సరాలు భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎస్పీ రెమా రాజేశ్వరీ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 8 నుండి 22వ తేదీ వరకు నిర్వహించే భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన నిర్వహించే 2కె ఫ్రీడం రన్ ఉదయం 8గంటలకు పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలో కూడా ఒకే సమయంలో 2కె రన్ ప్రారంభమవుతుందన్నారు. ఈనెల 16వ తేదీన జాతీయ గీతాలపన నిర్వహిస్తున్నట్లు దీనిలో జిల్లాలోని యువత, విద్యార్దులు, ఉద్యోగులు, ప్రజలు, పోలీస్‌స్టేషన్‌లలో నిర్వహించే కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున పాల్గొని దేశభక్తి పెంపోదించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు నర్సింహారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, సురేష్‌కుమార్, వెంకటరమణ, సిఐ



రమేష్, ఆర్ఐలు హరిబాబు, సంతోష్‌లు పాల్గొన్నారు.

# చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకున్న నడిగూడెం కోట



నడిగూడెం కోటలో వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

**నడిగూడెం, ఆగస్టు 9 ప్రభాతవార్త**

స్వాతంత్రోద్యమ చరిత్రలో నడిగూడెం పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందనడానికి కోటలో జాతీయ పతాకాన్ని రూపకల్పన చేయడమే అందుకు నిదర్శనమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. స్థానిక కోటలో మంగళవారం జరిగిన వజ్రోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఎగురవేశారు. ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు వజ్రోత్సవ వేడుకల్లో భాగస్వామ్యం కావాలని, ఇంటింటా జాతీయ పతాకాలు ఎగురవేయాలన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య ఇక్కడ జాతీయ జెండాను రూపొందించి నడిగూడెం పేరును దేశ నలుమూలలా మారుమోగేలా చేశారన్నారు. స్వాతంత్రోద్యమ చరిత్రలో మునగాల పరగణా ప్రధాన భూమి పోషించిందన్నారు. మువ్వన్నెల జెండా నడిగూడెంలో రూపొందించడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణమన్నారు. తాను ఈ వేడుకల్లో పాల్గొనడం సువర్ణ అవకాశమన్నారు. పత్తి వ్యాపారం నిమిత్తం నడిగూడెం వచ్చిన పింగళి వెంకయ్య జాతీయ జెండాను రూపొందించి నడిగూడెంకు కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చారన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నడిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థులు బ్యాండ్, మార్చ్‌ఫాస్ట్‌తో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, సింగిల్‌విండో చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, సిఐలు ఆంజనేయులు, ప్రసాద్, టిఆర్ఎస్ నాయకులు వెంకటనర్సయ్య, కాసాని వెంకటేశ్వర్లు, పల్లా నర్సిరెడ్డి, బడేటి చంద్రయ్య, పాలడుగు ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, మహేష్, వీరస్వామి, జలీల్, ఖలీల్ అహ్మద్, భోనగిరి ఉపేందర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు.

# గాంధీ సినిమాను వీక్షించిన డిఈఓ భిక్షపతి

**నల్లగొండ టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త:**

స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్‌లో పాఠశాల విద్యార్ధులతో కలిసి డిఈఓ బొల్లారం భిక్షపతి సినిమాను వీక్షించారు. ఈ నెల 9వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఉచితంగా ప్రతి పాఠశాల విద్యార్ధిని, విద్యార్ధులు తిలకించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. మండల ఎంఈఓలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్ధులు సినిమా చూసి వెళ్లేందుకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా తీజ్ పండుగ

**తిరుమలగిరి సాగర్, అగస్టు 08, ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండలంలోని ఎర్రచెరువుతండాలో గిరిజనులు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ తీజ్ పండుగ ఉత్సవాలకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ హాజరై మాట్లాడారు. ప్రకృతిని, వ్యవసాయాన్ని నమ్ముకుని జీవించే గిరిజనుల పంటలు సమృద్ధిగా పండాలని, పాడి పశువులు క్షేమంగా, అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటూ వన దేవతలను పూజించి సీత్లా పండుగ సంబురాలు జరుపుకున్నారు. తీజ్ ఉత్సవాల సందర్భంగా గిరిజనులు, మహిళలు, యువతులు గోదుమల మొలకలు బుట్టలను తీజ్ ప్రతిమలుగా భావించి వాటిని ఎత్తుకొని బంగారా సంప్రదాయ నృత్యాలతో అనందంగా అట పాటలతో సందడి తమ సంస్కృతి సంప్రదాయాలతో తీజ్ పండుగ వేడుకలను జరుపుకున్నారు. రాఖీ పౌర్ణమికి ఒక రోజు ముందు బంజారా యువతులు పుట్టమట్టిని సేకరించి తమ ఇళ్లల్లో ఓ బుట్టలో ఉంచి వాటిలో గోధుమ విత్తనాలు చల్లుతారు. అప్పటి నుంచి తొమ్మిది రోజుల పాటు శ్రావణమాసం సందర్భంగా ఉపవాసాలు ఉండి ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళలో ఈ గోధుమ అలికిన బుట్టలో నీళ్ల పోస్తూ వాటిని పూజించి అప్పై తమ సాంప్రదాయబంజారా పాటలు పాడుతూ నృత్యాలు చేసారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య, సర్పంచ్ జిగిని జోగానాయక్, మల్లిఖార్జున్, గజ్జల శ్రీనివాసరెడ్డి, హరికృష్ణ, కార్తీక్‌గౌడ్, రమేష్ , శ్రీను, బిచ్చు, బీలునాయక్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు




